సాక్షి
రంగారెడ్డి
శుక్రవారం । 13 । జనవరి । 2023

ముందస్తు సంబరాలు

శుక్రవారం నుంచి అన్ని విద్యాసంస్థలకు సంక్రాంతి సెలవులు కావడంతో గురువారం ఆయా పాఠశాలలు, కళాశాలల్లో సంబరాలు జోరుగా నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణలో ఆకట్టుకున్నారు. భోగి మంటలు వేసి.. రంగవల్లులు తీర్చిదిద్ది.. గొబ్బెమ్మలు పెట్టి.. పాలు పొంగించి.. గాలిపటాలు ఎగురవేసి.. సందడి చేశారు. పలుచోట్ల ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు పండుగ విశిష్టత గురించి తెలియజేశారు.



హుడాకాంప్లెక్స్: ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు



ఇబ్రహీంపట్నం రూరల్: సంప్రదాయ వస్త్రధారణలో చిన్నారులు



మొయినాబాద్‌రూరల్: ఫార్మసీ విద్యార్థినుల నృత్యం



మొయినాబాద్: భోగి మంటలు వేస్తున్న పీజీ విద్యార్థులు, అధ్యాపకులు

న్యూస్‌రీల్

ఫార్మా రైతులకు సరైన పరిహారం అందించాలి



సర్వేలో పాల్గొన్న సీపీఎం, ప్రజా సంఘాల నాయకులు

యాచారం: ఫార్మా రైతులకు సరైన పరిహారం అందించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి డిమాండ్ చేశారు. సీపీఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం మండలంలోని కుర్మిద్ద, మంగళిగడ్డతండాలో ఫార్మా సిటీ రైతుల సమగ్ర సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ.. భూమి తీసుకునేటప్పుడు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. భూములు కోల్పోయిన రైతులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, కాలుష్యం లేని కంపెనీలు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు సీహెచ్ జంగయ్య, సీపీఎం యాచారం మండల కార్యదర్శి ఆలంపల్లి నర్సింహ, పి.అంజయ్య, జగన్, శ్రీనివాస్ రెడ్డి, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

పంటల నమోదుకు సహకరించండి



పాలిహౌస్‌లో పంటను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి గీతారెడ్డి

మొయినాబాద్: యాసంగిలో రైతులు సాగు చేసే పంటల వివరాలను ఆన్‌లైన్‌లో పక్కాగా నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి గీతారెడ్డి అన్నారు. మండల పరిధిలోని దేవల్‌వెంకటాపూర్‌లో వ్యవసాయ విస్తరణ అధికారులు చేపడుతున్న పంటల నమోదును గురువారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆన్‌లైన్‌లో పంటల నమోదు ఆధారంగానే ధాన్యం కొనుగోలు జరుగుతుందన్నారు. అందుకే రైతులు ఏఈఓలకు సహకరించి తాము సాగుచేసిన పంటల వివరాలను సంపూర్ణంగా తెలియజేయాలని సూచించారు. పంటల నమోదు సరిగా జరగకపోతే యాసంగిలో పండించిన ధాన్యం కొనుగోలుకు ఇబ్బంది అవుతుందన్నారు. ఆన్‌లైన్‌లో నమోదు లేని పంటల ధాన్యం కొనుగోలు జరగదన్నారు. ఈ విషయాన్ని రైతులు గుర్తించాలన్నారు. ఆమె వెంట మండల వ్యవసాయాధికారి రాగమ్మ తదితరులు ఉన్నారు.

పండక్కి.. బండెక్కి..



- సంక్రాంతి ప్రయాణికులతో కిక్కిరిసిన రైళ్లు, బస్సులు
- సొంత వాహనాల్లోనూ తరలిన నగరవాసులు
- భారీగా వాహనాల రద్దీ.. టోల్‌గేట్‌ల వద్ద పడిగాపులు

సాక్షి, సిటీబ్యూరో: సంక్రాంతి సందర్భంగా మహానగరం పల్లెబాట పట్టింది. ప్రయాణికుల రద్దీతో గురువారం బస్టాండ్‌లు, రైల్వేస్టేషన్లు కిక్కిరిశాయి. రిజర్వేషన్లు లభించని ప్రయాణికులు సాధారణ బోగీల్లో బయలుదేరారు. వివిధ ప్రాంతాలకు వెళ్లే అన్ని రైళ్లలో రద్దీ పోటెత్తింది. ఆర్టీసీ, ప్రైవేట్ బస్సుల్లోనూ పెద్ద ఎత్తున బయలుదేరారు. వారం రోజులుగా సుమారు 20 లక్షల మందికిపైగా సొంతూళ్లకు వెళ్లినట్లు అంచనా. మరో రెండు రోజుల పాటు ప్రయాణికుల రద్దీ కొనసాగే అవకాశం ఉంది. బస్సులు, రైళ్లతో పాటు సొంత వాహనాల్లోనూ పల్లెబాట పట్టారు. నగర శివార్లలోని అన్ని కూడళ్లలో వాహనాల రద్దీ నెలకొంది. వివిధ మార్గాల్లో టోల్‌గేట్ల వద్ద గంటల తరబడి పడిగాపులు కాయాల్సి వచ్చింది. క్యాబ్‌లు, మాక్సీక్యాబ్‌లు, ట్యాక్సీలు, వ్యక్తిగత కార్లు రహదారులపై బారులు తీరాయి.

అరకొరగా ప్రత్యేక రైళ్లు

ప్రయాణికుల డిమాండ్ మేరకు రైళ్లు అందుబాటులో లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ముఖ్యంగా హైదరాబాద్ నుంచి వైజాగ్ వరకు ప్రత్యేక రైళ్లు పెద్దగా అందుబాటులో లేవు. దీంతో ఉత్తరాంధ్ర వైపు వెళ్లే ప్రయాణికులు ఆర్టీసీ, ప్రైవేట్ బస్సులపై ఆధారపడాల్సి వచ్చింది. ఆర్టీసీ బస్సుల్లో సాధారణ చార్జీలు వసూలు చేసినప్పటికీ ప్రైవేట్ బస్సుల్లో మాత్రం ప్రయాణికుల జేబులను లూటీ చేశారు. సికింద్రాబాద్ నుంచి విజయవాడ, కాకినాడ, తిరుపతి, నర్సాపూర్ తదితర ప్రాంతాలకు వెళ్లే రైళ్లు సైతం కిక్కిరిసిపోయాయి. నాంపల్లి, కాచిగూడ స్టేషన్లలోనూ సంక్రాంతి రద్దీ కనిపించింది. హైదరాబాద్ నుంచి సుమారు 50 ప్రత్యేక రైళ్లను ఈసారి అదనంగా ఏర్పాటు చేశారు. అయినా ప్రయాణికుల డిమాండ్‌ను భర్తీ చేయలేకపోయాయి.

అదనపు బస్సులకు డిమాండ్

హైదరాబాద్ నుంచి తెలుగు రాష్ట్రాలకు ప్రతిరోజూ రాకపోకలు సాగించే సుమారు 3,500 బస్సులతో పాటు మరో 4,350కి పైగా బస్సులను అదనంగా నడిపేందుకు ఆర్టీసీ ఏర్పాట్లు చేసింది. ఇప్పటి వరకు రెగ్యులర్ బస్సులతో పాటు మరో 2,500కుపైగా ప్రత్యేక బస్సులను నడిపినట్లు అధికారులు తెలిపారు. గురువారం రాత్రి మరికొన్ని బయలుదేరాయి. టీఎస్‌ఆర్టీసీతో పాటు ఏపీఎస్ ఆర్టీసీ కూడా ప్రత్యేక బస్సులను నడిపింది. ఇవి కాకుండా 1000కి పైగా ప్రైవేట్ బస్సులు పండగ సందర్భంగా రాకపోకలు సాగించాయి.

సొంత బండే సో బెటర్

ఇంటిల్లిపాదీ సొంత వాహనాల్లోనే ఎక్కువగా ఊరి బాట పట్టారు. తెలంగాణ జిల్లాలకు ఎక్కువ శాతం బైక్‌లపై వెళ్లగా ఏపీకి వెళ్లేవారు కార్లలో ఊళ్లకు బయలుదేరారు. దీంతో విజయవాడ, వరంగల్, సాగర్‌రోడ్డు, పటాన్‌చెరు, శామీర్‌పేట్ ప్రధాన రహదారులపై టోల్‌గేట్‌ల వద్ద వ్యక్తిగత వాహనాల రద్దీ ఎక్కువగా కనిపించింది.

విద్యార్థుల ఇంటిబాట



చేవెళ్ల బస్‌స్టేషన్‌లో రద్దీ

చేవెళ్ల: సంక్రాంతి పండుగ నేపథ్యంలో శుక్రవారం నుంచి ప్రభుత్వం సెలవులు ప్రకటించింది. దీంతో విద్యార్థులు వసతిగృహాల నుంచి ఇంటి బాట పట్టారు. దీంతో చేవెళ్లలోని బస్‌స్టేషన్ గురువారం కిటకిటలాడింది. పాఠశాలలకు చివరిరోజు కావటంతో తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు విద్యార్థులను తీసుకెళ్లడానికి ఉదయాన్నే వచ్చారు. సాయంత్రం సొంత గ్రామాలకు పయనమయ్యారు. బస్‌స్టేషన్‌లో రద్దీ నెలకొంది. సరపడా బస్సులు లేకపోవటంతో ప్రైవేటు వాహనాలను ఆశ్రయించారు.



బస్సులో ఎక్కేందుకు ఎగబడుతున్న విద్యార్థులు, ప్రయాణికులు

విద్యారంగాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు



సమావేశంలో మాట్లాడుతున్న యూటీఎఫ్ నాయకులు

- నిర్వీర్యం చేసేందుకు కుట్రలు
- వ్యాపారంగా చేసేందుకు ప్రయత్నాలు
- యూటీఎఫ్ నేతల విమర్శలు

సాక్షి, రంగారెడ్డిజిల్లా: జాతీయ విద్యా విధానం అమలుతో పేద విద్యార్థులకు విద్య దూరమయ్యే ప్రమాదం ఉందని.. కుల, మత, భాషా వైషమ్యాలతో విద్యారంగం భ్రష్టుపట్టే ప్రమాదం పొంచి ఉందని.. కేంద్ర ప్రభుత్వం జాతీయ విద్యా విధానాన్ని రద్దుచేసి శాస్త్రీయ విద్యా విధానాన్ని అమలు చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర నాయకుడు మాణిక్ రెడ్డి డిమాండ్ చేశారు. తుర్కయంజాల్‌లో ఈనెల 13, 14 తేదీల్లో నిర్వహించనున్న సంఘం రాష్ట్ర 5వ మహాసభల నేపథ్యంలో గురువారం సంఘం రాష్ట్ర కార్యదర్శి దుర్గాభవాని, నరసింహారావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గోపాల్ నాయక్, వెంకటప్పతో కలిసి విలేకరులతో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ వ్యవస్థను ప్రోత్సహిస్తుంటే.. కేంద్రం మూఢత్వ భావజాలాన్ని, మతతత్వాన్ని పెంపొందిస్తున్నాయని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలలను బలహీనపరుస్తూ విద్యారంగాన్ని వ్యాపారంగా మార్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయని మండిపడ్డారు. విద్యారంగంతోనే దేశ ప్రగతి ముడిపడి ఉంటుందని గుర్తు చేశారు. రాష్ట్రంలో 28 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. రాష్ట్ర మహాసభలో ప్రధానంగా ఉపాధ్యాయ సమస్యలు, విద్యారంగంలో ప్రభుత్వాలు తీసుకొస్తున్న మార్పులపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. దుర్గాభవాని మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీపీఎస్‌ను, కాంట్రాక్ట్ పద్ధతిని రద్దుచేసి దేశానికి ఆదర్శం కావాలన్నారు. ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శులు వెంకటి, గాలయ్య, శాంతికుమారి, శ్రీధర్, జిల్లా ఉపాధ్యక్షులు రాములయ్య, కల్పన తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామికాభివృద్ధే లక్ష్యం

మంత్రి సబితారెడ్డి



కంపెనీని ప్రారంభించి పరిశీలిస్తున్న మంత్రి సబితారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డి, కంపెనీ ప్రతినిధులు

మహేశ్వరం: తెలంగాణ ప్రభుత్వం ఎనిమిదేళ్ల కాలంలో ఐటీ, పరిశ్రమల మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో 21 వేల కంపెనీలు రాష్ట్రానికి వచ్చాయని విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి అన్నారు. తుమ్మలూరు సమీపంలోని ప్లాస్టిక్ పార్కులో 35 ఎకరాల విస్తీర్ణంలో చిరిపాల్ పాలీఫిల్మ్ కంపెనీని గురువారం ఆమె జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, కంపెనీ ప్రతినిధులు, టీఎస్‌ఐఐసీ ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో టీఎస్ ఐపాస్ ద్వారా ఎలాంటి మధ్యవర్తిత్వం, అవినీతికి ఆస్కారం లేకుండా అతి తక్కువ సమయంలో అన్ని రకాల అనుమతులు అందించి కంపెనీలు స్థాపించేలా పారిశ్రామిక విధానం తీసుకొచ్చినట్లు గుర్తు చేశారు. ప్రభుత్వం పెట్టుబడిదారులకు సంపూర్ణ సహకారం అందిస్తుందన్నారు. పరిశ్రమలు, కంపెనీలు ఏర్పాటుతో స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని మంత్రి తెలిపారు. పారిశ్రామికాభివృద్ధి జరగాలన్నదే ప్రభుత్వ అభిమతమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, చిరిపాల్ కంపెనీ చైర్మన్ వేద ప్రకాష్, ఎండీ జై ప్రకాష్ చిరిపాల్, టీఎస్‌ఐఐసీ వైస్ చైర్మన్ నర్సింహారెడ్డి, ఎంపీపీ రఘుమారెడ్డి, తుమ్మలూరు సర్పంచ్ మద్ది సురేఖ, ఉప సర్పంచ్ కె.శ్రీహరి, ఎంపీటీసీ రామిరెడ్డి, తుక్కుగూడ మున్సిపల్ వైస్ చైర్మన్ భవానీ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులను అన్ని విధాలా ఆదుకుంటాం

కందుకూరు: ఫార్మాసిటీలో భూములు కోల్పోయిన రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని మంత్రి సబితారెడ్డి అన్నారు. మండలంలోని బేగరికంచె పరిధి మీర్‌ఖాన్‌పేట రెవెన్యూలో టీఎస్‌ఐఐసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న హెచ్‌ఎండీఏ వెంచర్‌ను గురువారం ఆమె టీఎస్‌ఐఐసీ ఎండీ నర్సింహారెడ్డితో కలిసి సందర్శించారు. వెంచర్‌లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. అనంతరం వెంచర్‌లో ఏర్పాటు చేస్తున్న ప్లాట్లను మ్యాప్ ద్వారా పరిశీలించారు. త్వరగా పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు ప్లాట్లను కేటాయించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఫార్మాసిటీలో భూములు ఇచ్చిన రైతులకు ఎకరాకు 120 గజాల చొప్పున 600 ఎకరాల్లో హెచ్‌ఎండీఏ ద్వారా అభివృద్ధి చేస్తున్న లేఅవుట్‌లో ప్లాట్లను కేటాయిస్తామన్నారు. లాటరీ ద్వారా ప్లాట్లను కేటాయించేలా అధికారుల్ని ఆదేశించామన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ సూరజ్‌కుమార్, తహసీల్దార్ మహేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ డి.చంద్రశేఖర్, సర్పంచ్ సరళమ్మ, ఎంపీటీసీ రాములు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, చిర్ర సాయిలు, శేఖర్ పాల్గొన్నారు.

వ్యవసాయ కోర్సులను అభివృద్ధి చేయాలి

ఐసీఏఆర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆర్‌సీ అగర్వాల్



గురూజీ కమ్లేష్ పటేల్‌ను సన్మానిస్తున్న ఆర్‌సీ అగర్వాల్

నందిగామ: స్వయం సమృద్ధి గల భారతదేశాన్ని తయారు చేయడానికి యువ వ్యవసాయవేత్తలు ముందుకు రావాలని ఐసీఏఆర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆర్‌సీ అగర్వాల్ సూచించారు. మండల పరిధిలోని కాన్హా శాంతి వనంలో ఇండియన్ కౌన్సిల్ ఫర్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసీఏఆర్), హార్ట్‌ఫుల్‌నెస్ ఎడ్యుకేషన్ ట్రస్టు సహకారంతో ఆగ్రో యూత్ సమ్మిట్‌ను గురువారం నిర్వహించారు. ఆర్‌సీ అగర్వాల్ ముఖ్యఅతిథిగా హాజరై గురూజీ కమ్లేష్ పటేల్‌తో కలిసి సమ్మిట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతేడాది ఆగస్టులో హెచ్‌ఈటీ, ఐసీఏఆర్ అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని, నాటి నుంచి 50 విశ్వవిద్యాలయాలకు చెందిన సుమారు 10 వేల మంది విద్యార్థులు ప్రయోజనం పొందారని గుర్తు చేశారు. రాబోయే కాలంలో వ్యవసాయానికి డిమాండ్ ఎక్కువగా ఉంటుందని, దానిని దృష్టిలో పెట్టుకొని వ్యవసాయ కోర్సులను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గతంతో పోల్చి చూస్తే వ్యవసాయ కోర్సులపై విద్యార్థులు మక్కువ చూపుతున్నారని అన్నారు. తక్కువ వనరుల నుంచి ఎక్కువ దిగుబడులను తీసేందుకు ఈ సమ్మిట్ దోహదపడుతుందన్నారు. ప్రస్తుతం 30 నుంచి 40 దేశాలకు ఆహారం ఇవ్వగల స్థాయిలో మన దేశం ఉందని, దీనిని మరింత మెరుగుపర్చుకోవాలని సూచించారు. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ సమ్మిట్‌లో వివిధ రాష్ట్రాలకు చెందిన సుమారు 2 వేల మంది విద్యార్థులు వ్యవసాయ పని విధానం, పరిశోధన, ఆధునిక పద్ధతుల గురించి తెలుసుకుంటారని చెప్పారు. గురూజీ కమ్లేష్ పటేల్ మాట్లాడుతూ.. దేశ ప్రజలకు ఆహారం అందించడం మన విధి అన్నారు. కార్యక్రమంలో హార్ట్‌ఫుల్‌నెస్ క్యాంపస్ డైరెక్టర్ రమేష్ కృష్ణన్, సమ్మిట్ కన్వీనర్ నివేదిత శ్రేయాన్స్, పలువురు వైస్ చాన్స్‌లర్లు, విద్యావేత్తలు పాల్గొన్నారు.

పొగ మంచులో ప్రయాణాలొద్దు

- ఔటర్, హైవేలపై వాహనాలు నిలపకూడదు
- అజాగ్రత్తగా డ్రైవింగ్ చేస్తే ప్రమాదాలు తప్పవు
- పలు సూచనలు చేసిన సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు

సాక్షి, సిటీబ్యూరో: సంక్రాంతి పండుగ, వారాంతం కలిసి రావటంతో నగరవాసులు సొంతూళ్లకు పయనమయ్యారు. మరోవైపు రాష్ట్రంలో పొగమంచుతో కూడిన వాతావరణం నెలకొంది. రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్న నేపథ్యంలో ట్రాఫిక్ పోలీసులు తెల్లవారుజామున ప్రయాణాలకు దూరంగా ఉండాలని కోరారు. పూర్తిగా తెల్లవారిన తర్వాత సూర్యకాంతిలో ప్రయాణించడం శ్రేయస్కరమని సూచించారు. వ్యక్తిగత వాహనాల్లో కుటుంబంతో కలిసి వెళ్లేందుకు సిద్ధమవుతున్న నగరవాసులకు ట్రాఫిక్ పోలీసులు పలు సూచనలు చేశారు.

ఔటర్, హైవేలపై జాగ్రత్త..

దట్టమైన పొగమంచు కారణంగా ఔటర్ రింగ్ రోడ్డు, రాష్ట్ర, జాతీయ రహదారులపై ప్రయాణించే సమయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయా రహదారుల్లో వాహనాలను నిలపకూడదు. హైవేలపై ప్రయాణిస్తున్నప్పుడు ఏమాత్రం నలత అనిపించినా, నిద్ర వచ్చినా రోడ్డు మీద వాహనాన్ని క్యారేజ్‌పై నిలివేయకుండా రోడ్డు దిగి ఒక పక్కన లేదా కేటాయించిన పార్కింగ్ స్థలంలో మాత్రమే నిలిపివేయాలని సూచించారు. పొగమంచు కారణంగా రోడ్డు స్పష్టంగా కనిపించదు. ఆగి ఉన్న వాహనాలను ఢీకొని ప్రమాదాలు జరిగిన సందర్భాలు అనేకం ఉన్నాయని గుర్తు చేశారు. బ్రేకులు వేసేటప్పుడు వెనకాల వస్తున్న వాహనాలను అద్దాల నుంచి చూసి మాత్రమే వేయాలి తప్ప అకస్మాత్తుగా బ్రేకులు వేయకూడదని, ఇతర వాహన డ్రైవర్లు వాహనాన్ని గుర్తించేందుకు వీలుగా బీమ్ హెడ్‌లైట్లను వినియోగించాలని సూచించారు.

ఇవి పాటించండి

- ఇతర వాహనాలకు తగినంత దూరం పాటించాలి.
- హజార్డ్ లైట్లను ఆన్ చేసి ఉంచాలి.
- సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ, కారులో అధిక శబ్దం మ్యూజిక్‌తో ప్రయాణించకూడదు. వెనకాల వచ్చే వాహనాల హారన్ వినిపించదు.
- పొగమంచులో ఎదుటి వాహనాలు, పశువులు స్పష్టంగా కనిపించవు. అందుకే తరుచూ హారన్ కొడుతూ ప్రయాణించడం ఉత్తమం.
- లేన్ మారుతున్నప్పుడు లేదా మలుపుల సమయంలో కిటికీలను కిందికి దింపాలి. దీంతో వెనకాల వచ్చే ట్రాఫిక్ స్పష్టంగా వినిపిస్తుంది.
- ఐదారు గంటల పాటు కంటిన్యూగా డ్రైవింగ్ చేయకుండా మధ్యలో కాస్త విశ్రాంతి తీసుకోవాలి.

కేసీఆర్ ప్రధాని కావాలని పాదయాత్ర



కొత్తూరు: ఆనంద్‌తో పాటు పాదయాత్ర చేస్తున్న నాయకులు

షాద్‌నగర్: కేసీఆర్ ప్రధానమంత్రి కావాలని కోరుతూ జోగులాంబ గద్వాల జిల్లా వేముల గ్రామానికి చెందిన విశ్రాంత సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ ఆనంద్ పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్ర గురువారం షాద్‌నగర్ చేరుకుంది. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నేతలు పులిజాల నవీన్, గుడ్డుయాదవ్, వెంకట్ యాదవ్‌లు పాదయాత్ర చేపట్టిన ఆనంద్‌కు ఘనస్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ కేసీఆర్ ప్రధాని కావాలని కోరుతూ వేముల గ్రామం నుంచి ప్రగతి భవన్ వరకు పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీయం కేసీఆర్ అభివృద్ధి సంక్షేమ పథకాలను చేపడుతున్నారని అన్నారు. దేశ ప్రజలందరు కేసీఆర్ స్థాపించిన బీఆర్‌ఎస్ పార్టీని స్వాగతిస్తున్నారని అన్నారు.

కొత్తూరులో ఘన స్వాగతం

కొత్తూరు: సీఎం కేసీఆర్ ప్రధాని కావాలని ఆనంద్ చేపడుతున్న పాదయాత్ర కొత్తూరుకు చేరుకోవడంతో నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు స్థానిక నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ ప్రధానమంత్రి అయితే అన్ని రాష్ట్రాలు అభివృద్ధి సాధిస్తాయన్నారు. అనంతరం వై జంక్షన్ కూడలిలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కోస్గి శ్రీనివాస్, పెంటనోళ్ల యాదగిరి, రవినాయక్, శ్రావణ్, బాలరాజు, లక్ష్మయ్య, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం

- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి
- 110 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి

ఇబ్రహీంపట్నం రూరల్: తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శమని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నంలో గురువారం కల్యాణ లక్ష్మి , షాదీముబారక్ లబ్ధిదారులు 110 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బిడ్డల పెళ్లిళ్లకు పెద్దన్నగా కేసీఆర్ నిలుస్తున్నారని చెప్పారు. పేద కుటుంబాలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ ఎంతో ఉపయోగపడుతున్నాయని చెప్పారు. ప్రతి ఇంటికి ఏదో ఒక సంక్షేమ పథకం అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదేనని చెప్పారు. దళితబంధు, రైతుబంధు, రైతుబీమా, ఆసరా పింఛన్‌లాంటి పథకాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. నియోజకవర్గంలో 10వేల మందికి కొత్త పింఛన్లు మంజూరు అయ్యాయని, పెండింగ్‌లో ఉన్న వాటికి కూడా త్వరలో పరిష్కారం చూపుతామని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఐటీ సెక్టార్ ద్వారా ప్రభుత్వానికి రూ.40వేల కోట్లు ఆదాయం వస్తుందన్నారు. గత ప్రభుత్వాల హయాంలో పెన్షన్ రూ.200 ఇస్తే బీఆర్ఎస్ సర్కార్ రూ.2వేలకు పెంచిందని గుర్తు చేశారు. ఐకేపీ మహిళా స్వయం సహాయ సంఘాలను ఆర్థికంగా ఎదగడానికి వడ్డీలేని రుణాలు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఎక్కడ చూసినా విశాలమైన డబుల్ రోడ్లు వేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రయ్య, ఇబ్రహీంపట్నం ఎంపీపీ కృపేష్, వైస్ ఎంపీపీ మంచిరెడ్డి వెంకట ప్రతాప్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రవీందర్‌రెడ్డి, ఆదిబట్ల మున్సిపాలిటీ చైర్‌పర్సన్ ఆర్తిక, ఇబ్రహీంపట్నం చైర్‌పర్సన్ స్రవంతి, సర్పంచ్‌లు రాంరెడ్డి, కవిత, గీత , బల్వంత్‌రెడ్డి, ఎంపీటీసీలు చెరుకూరి మంగ రవీందర్, నాగమణి, భరత్‌రెడ్డి, తహసీల్దార్ రామ్మోహన్, ఎంపీడీఓ జయరాం విజయ్ పాల్గొన్నారు .

సైబర్ నేరగాడి అరెస్టు



పోలీసుల అదుపులో రాజ్‌కుమార్

కొత్తూరు: అమాయకులకు ఫోన్ చేసి మోసగిస్తున్న ఓ సైబర్ నేరస్తుడిని పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. సీఐ బాలరాజు వివరాల మేరకు మండల పరిధిలోని తీగాపూర్‌కు చెందిన పబ్బ నర్సింహ అవసరాల నిమిత్తం రెండేళ్ల క్రితం కొత్తూరు పట్టణంలోని ఓ బ్యాంకులో బంగారు నగలు కుదువపెట్టాడు. ఈ నేపథ్యంలో మంచిర్యాల జిల్లా గుడిపల్లి (వెంకటాపూర్)కి చెందిన సల్లూరి రాజ్‌కుమార్ గతేడాది నవంబర్‌లో నర్సింహకు ఫోన్‌చేసి మీరు బ్యాంకులో తీసుకున్న రుణానికి వడ్డీ చెల్లించాలని లేని పక్షంలో నగలను వేలం వేస్తామని చెప్పాడు. దీంతో నర్సింహ రాజ్‌కుమార్‌కు గూగుల్‌పే ద్వారా రూ.6వేలు పంపాడు. తర్వాత ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ రావడంతో మోసపోయినట్లు గుర్తించి పోలీసులను ఆశ్రయించాడు. విచారణ చేపట్టిన పోలీసులు నేరస్తుడి చిరునామాను తెలుసుకుని అతడి ఇంటికి వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం బాధితుడి నుంచి పన్నెండు వందలు రికవరీ చేయడంతో పాటు రిమాండ్‌కు తరలించారు. కేసు ఛేదనలో భాగంగా ఏఎస్ఐ అబ్దుల్లా, ఆయన బృందాన్ని సీఐ అభినందించారు.

సోలార్ విద్యుత్‌తో ఎంతో మేలు



ప్రభుత్వ పాఠశాలలో సోలార్ ప్యానల్‌ను పరిశీలిస్తున్న రెడ్కో చైర్మన్ సతీష్‌రెడ్డి

రెడ్కో చైర్మన్ సతీష్‌రెడ్డి

మీర్‌పేట: సోలార్ విద్యుత్‌తో ప్రభుత్వ పాఠశాలలకు భారం తగ్గుతుందని రెడ్కో చైర్మన్ వై.సతీష్‌రెడ్డి తెలిపారు. మీర్‌పేట జిల్లెలగూడలోని చల్లా లింగారెడ్డి ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు-మనబస్తీలో భాగంగా ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ ప్యానళ్లను గురువారం మీర్‌పేట కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డితో కలిసి ఆయన పరిశీలించి నిర్వహణ గురించి అధికారులకు వివరించారు. అదే విధంగా తరగతి గదుల్లో రెడ్కో సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎల్ఈడీ లైట్లు, బీఎల్‌డీసీ ఫ్యాన్లను పరిశీలించి వాటి పనితీరును ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన ఊరు-మనబడి కార్యక్రమం ద్వారా తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులతో కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారిపోయాయన్నారు. జిల్లెలగూడ ప్రభుత్వ పాఠశాల అద్భుతంగా ఉందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో రెడ్కో ప్రాజెక్ట్ డైరెక్టర్ అమరేందర్‌రెడ్డి, డీఎం రవిందర్, ఏడీఓ పి.ఎల్లయ్య, స్థానిక కార్పొరేటర్ గజ్జెల రాంచందర్, ప్రధానోపాధ్యాయులు వై.సరళారెడ్డి పాల్గొన్నారు.

అసలే బాలుడు.. ఆపై బైక్ నడిపి..

ఒకరు మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు

నందిగామ: అసలే బాలుడు.. ఇంట్లో చెప్పకుండా బైక్ తీసుకున్నాడు.. అంతటితో ఆగక.. వాళ్ల పెద్దనాన్న కుమారుడు (మైనర్)ను వెంటపెట్టుకున్నాడు.. ఇద్దరూ రైడ్ చేస్తుండగా బైక్ అదుపుతప్పింది. ఈ ఘటనలో ఓ బాలుడు మృతి చెందగా, మరో బాలుడికి తీవ్రగాయాలయ్యాయి. మండల పరిధిలోని రంగాపూర్ గ్రామ సమీపంలో గురువారం ఈ ఘటన చోటుచేసుకుంది. నందిగామ ఇన్‌స్పెక్టర్ రామయ్య కథనం ప్రకారం వివరాలు.. రంగాపూర్ గ్రామానికి చెందిన తోట విష్ణు వర్ధన్ (14) గురువారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో తండ్రికి చెందిన బైక్‌ను తీసుకున్నాడు. పక్కన్నే ఉన్న పెద్దనాన్న కుమారుడైన చందు(16) ను బైక్‌పై ఎక్కించుకొని గ్రామ సమీపంలోని చెరువుకట్టపైకి రైడ్‌కు వెళ్లారు. దీంతో వారు నడుపుతున్న బైక్‌కు అకస్మాత్తుగా ఓ కుక్క అడ్డు రావడంతో అదుపు తప్పి కిందపడిపోయారు. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో స్థానికులు క్షత గాత్రులను చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అప్పటికే విష్ణు వర్ధన్ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ మేరకు మృతుడి తండ్రి సిద్దేశ్వర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ రామయ్య తెలిపారు.

ఉన్న ఒక్క కొడుకు చనిపోవడంతో..

సిద్దేశ్వర్‌కు కొడుకు విష్ణు వర్ధన్‌తో పాటు ఓ కూతురు ఉంది. ఇద్దరిలో విష్ణు వర్ధన్ పెద్ద వాడు. కుమారుడు చనిపోవడంతో ఆ కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

హామీల అమలులో సర్కారు విఫలం



ఐక్యతను చాటుతున్న నాయకులు

ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అజయ్‌కుమార్ యాదవ్

షాద్‌నగర్‌రూరల్: ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ప్రజాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్ అన్నారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అజయ్‌కుమార్ యాదవ్ హాజరై మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయితే తమ బతుకులు బాగుపడతాయని ప్రజలు భావించారని అన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణను సీఎం కేసీఆర్ అప్పులపాలు చేశారని ఆరోపించారు. నిరుద్యోగులు ఉద్యోగాలు వస్తాయని భావిస్తే కేసీఆర్ తన కుటుంబ సభ్యులకే ఉద్యోగాలు ఇచ్చారని ఎద్దేవా చేశారు. రాష్ట్రాన్ని బార్లు, బీర్ల తెలంగాణగా మార్చారని అన్నారు. దశాబ్దాలు గడుస్తున్నా పేదలకు విద్య, వైద్యం ఉచితంగా అందకపోవడం శోచనీయమని అన్నారు. పేదవాడిని అసెంబ్లీకి పంపడమే ప్రజా పార్టీ లక్ష్యమని అన్నారు. సామాజిక తెలంగాణ ప్రజాపార్టీతోనే సాధ్యమని అన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో అన్ని స్థానాలకు పార్టీ పోటీ చేస్తుందని అన్నారు. సమావేశంలో నాయకులు సత్యనారాయణ, తిరుపతి, రాములు, అంజయ్య, రాములు, శంకరయ్య, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

కిడ్నాప్ కథ సుఖాంతం

ఏడుగురి అరెస్టు



ప్రధాన నిందితుడు కేతావత్ శంకర్

ఇబ్రహీంపట్నం రూరల్: నాదర్‌గుల్‌లో జరిగిన కిడ్నాప్ కథ సుఖాంతమైంది. 24 గంటలు గడవక ముందే ఆదిబట్ల పోలీసులు కేసును ఛేదించారు. దంపతులను సురక్షితంగా కాపాడి, కిడ్నాప్‌నకు పాల్పడిన ఏడుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఆదిబట్ల క్రైం ఎస్ఐ సురేశ్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లా లింగాల మండలం, దారారం గ్రామానికి చెందిన కేతావత్ శంకర్, విజయ దంపతులు ఇద్దరు కుమారులు, కుమార్తెతో కలిసి నాదర్‌గుల్‌లో నివాసం ఉండేవారు. తరచూ గొడవలు పడుతుండటంతో గతంలో సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో విజయ భర్తపై కేసు పెట్టింది. అప్పట్లో కౌన్సెలింగ్ ఇచ్చి పంపించారు. మళ్లీ భర్త వేధింపులకు గురిచేయడంతో ఆదిబట్ల పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించింది. దంపతుల మధ్య గొడవకు కేతావత్ శంకర్.. బామ్మార్ది కృష్ణ, అతని భార్య పద్మలని వారిపై కక్ష్య పెంచుకున్నాడు. మంగళవారం కృష్ణ , పద్మలు పని చేస్తున్న చోటకు వెళ్లి వారిపై దాడి చేసి కారులో వేసుకొని కిడ్నాప్ చేశాడు. కేతావత్ శంకర్‌కు సహకరించిన కేతావత్ చిన్నా, సీతారం, నల్లబోతుల రమేష్, పద్మ, మనుపాటి రాజు, కంప తిరుపతియ్యలు కిడ్నాప్‌కు సహకరించారని పోలీసులు గుర్తించారు. ఏడుగురిని 24 గంటల్లో పట్టుకుని అరెస్టు చేశారు. గురువారం వీరిని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

క్లుప్తంగా

ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టిన టిప్పర్

భైకిస్టుకు తీవ్రగాయాలు

నందిగామ: అతివేగంగా టిప్పర్‌ను నడిపి బైక్‌ను ఢీ కొట్టడంతో ఒకరికి తీవ్ర గాయాలైన ఘటన దర్గారోడ్డులో గురువారం చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ రామయ్య తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మేకగూడ గ్రామానికి చెందిన కంకంటి శ్రీనివాస్ రెడ్డి(48) రోజు మాదిరిగానే తన బైక్‌పై వ్యవసాయ పొలంలోకి వెళ్లివస్తున్నాడు. గురువారం ఉదయం పొలానికి బైక్‌పై వెళ్తుండగా టిప్పర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో శ్రీనివాస్ రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు వెంటనే నగరంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రుడి భార్య జ్యోతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ రామయ్య తెలిపారు.

కాటేపల్లి గెలిస్తేనే సమస్యలకు మోక్షం



మాట్లాడుతున్న పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు చెన్నయ్య

మొయినాబాద్‌రూరల్: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాటేపల్లి జనార్దన్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపిద్దామని పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.చెన్నయ్య అన్నారు. గురువారం హిమాయత్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పలు ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.చెన్నయ్య మాట్లాడుతూ మార్చి నెలల జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మహబూబ్‌నగర్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నియోజకవర్గ ఎమ్మెల్సీగా కాటేపల్లి జనార్దన్‌రెడ్డిని గెలిపించాలని ఉపాధ్యాయులను కోరారు. ఉపాధ్యాయుడిగా, ప్రధానోపాధ్యాయుడిగా, మండలి, జిల్లా, రాష్ట్ర యూనియన్ నాయకుడిగా రెండు పర్యాయాలు ఎమ్మెల్సీగా విశేష అనుభవం ఉందన్నారు. విద్యారంగం, ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. కార్యక్రమంలో పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కూలి పనికి వచ్చి యువకుడి మృతి



దశరత్ మృతదేహం

కొందుర్గు: కూలి పనులకు వచ్చిన ఓ యువకుడు మృతి చెందిన ఘటన గురువారం సాయంత్రం జిల్లేడు చౌదరిగూడ మండలం లచ్చంపేటలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. పరిగి మండలం చౌడాపూర్ గ్రామానికి చెందిన దశరథ్ (24) కర్రలు కొట్టేందుకు తోటి కూలీలతో కలిసి లారీ పై లచ్చంపేట గ్రామానికి వచ్చాడు. అయితే కర్రలు కొట్టిన అనంతరం వాటిని లారీలో లోడు చేస్తుండగా ప్రమాదవశాత్తు మొద్దు దశరత్‌పై పడటంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.

'మరణం నా చివరి చరణం కాదన్న అలిశెట్టి'

సాక్షి, సిటీబ్యూరో: 'మరణం నా చివరి చరణం కాదు. సమరమే నా అంతిమ చిరునామా' అన్న అలిశెట్టి కవిత్వ పంక్తులు ఇప్పటికీ, ఎప్పటికీ జన హృదయాల్లో చిరస్థాయిగా నిలుస్తాయని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ వ్యాఖ్యానించారు. సాహిత్య అకాడమీ కార్యాలయంలో 'అలిశెట్టి ప్రభాకర్ జయంతి / వర్ధంతి' సందర్భంగా గురువారం ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాజిక తాత్వికతతో అలిశెట్టి ప్రభాకర్ రాసిన కవితలు జనం గుండెల్లో మార్మోగాయన్నారు. అక్షరాన్ని ఆయుధంగా చేసి దోపిడీ వ్యవస్థపై కవితా యుద్ధం చేసిన కలం యోధుడిగా అలిశెట్టి ప్రభాకర్ నిలిచిపోయారన్నారు. తేజోమూర్తుల జీవిత చరిత్రలు, వారి రచనలను నేటి తరానికి తెలియజేసినప్పుడే మన సాహిత్య, సాంస్కృతిక సౌరభాలు వర్ధిల్లుతాయని వ్యాఖ్యానించారు.

త్వరలో మూసీ బ్రిడ్జీల పనులు



నమూనా చిత్రం

సాక్షి, సిటీబ్యూరో: మూసీపై బ్రిడ్జీలు నిర్మించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించి రెండేళ్లవుతున్నా ఇప్పటి వరకు పనులు ప్రారంభం కాలేదు. 2020లో కురిసిన భారీ వర్షాలతో తక్కువ ఎత్తులో కాజ్‌వేలున్న ప్రాంతాల్లో వంతెనలు నిర్మించాలనుకున్నారు. మూసీ పరిసర ప్రాంతాల ముంపు సమస్యలు పునరావృతం కాకుండా ఉండేందుకు తొలుత ఐదు ప్రాంతాల్లో (చాదర్‌ఘాట్, మూసారంబాగ్, ఇబ్రహీంబాగ్, మంచిరేవుల-నార్సింగి, ప్రతాపసింగారం-గౌరెల్లి) నిర్మించాలనుకున్నారు. అవి సాదాసీదాగా కాకుండా నిర్మాణపరంగానూ, చూడటానికి ప్రత్యేకంగా ఉండి పర్యాటక ప్రాంతాలుగానూ అభివృద్ధి చెందేలా ప్రత్యేక డిజైన్లతో ఉండాలనుకున్నారు. అనుభవజ్ఞులతో పాటు ఔత్సాహిక ఆర్కిటెక్టులను సైతం డిజైన్ల పోటీకి ఆహ్వానించారు. ఎన్నో మంచి డిజైన్లు వచ్చినా వేటినీ ఖరారు చేయలేదు. మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు అధికారులు పారిస్‌లోని బ్రిడ్జీలను అధ్యయనం చేసి వచ్చారు. వాటిని దృష్టిలో ఉంచుకొని హైదరాబాద్‌కు తగిన విధంగా ప్రత్యేక డిజైన్లతో నిర్మించాలని ఆయన ఆదేశించడంతో ఆ దిశగా ప్రయత్నాలు చేస్తున్నారు. డిజైన్ల రూపకల్పన జరిగి ఖరారయ్యాకే పనులు చేపడితే ఆలస్యమవుతుందని, వర్షాకాలంలో పనులు చేయలేని పరిస్థితులు ఉంటాయనే ఉద్దేశంతో త్వరలోనే పనులు ప్రారంభించాలనుకుంటున్నారు. ఫౌండేషన్లు, పిల్లర్ల వంటి పనులు పూర్తి చేస్తే డిజైన్లు ఖరారయ్యాక మిగతా పనులు చేయవచ్చని ఆలోచించారు. ఎలాంటి డిజైన్లతోనైనా చేసేందుకు వీలుగా ప్రాథమిక దశలోని పనులు పూర్తి చేయాలని భావిస్తున్నారు. వేసవిలోగా సాధ్యమైనన్ని ఎక్కువ పనులు పూర్తి చేయాలని భావిస్తున్నారు. ఈ మేరకు త్వరలో కార్యాచరణ రూపొందించి పనులు ప్రారంభించనున్నట్లు సంబంధిత అధికారులు పేర్కొన్నారు. మూసీ-ఈసీలపై 15 బ్రిడ్జీల నిర్మాణానికి అవసరమైన రూ.545 కోట్లకు ప్రభుత్వం గత సంవత్సరమే పరిపాలన అనుమతులు మంజూరు చేసింది.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

■ పండుగ ఆఫర్ 20గ్రా. గోల్డ్ ఫ్రీ, 1/2 ఎకరం 11లక్షలు. ఎర్రచందనం చెట్లపై కోట్ల ఆదాయం. 100అ రోడ్డు, 22 సెం. లో పెరిగిన మొక్కలు కలవు. ఫోన్ : 8801803689. [HA-89937]

FLAT FOR SALE

■ జూబ్లీహిల్స్ రోడ్ నెం. 86, 1st. ఫ్లోర్, 3BHK 2400 Sft. UDS 100 (సర్వెంట్ రూం) & బంజారాహిల్స్ రోడ్ నెం. 14 E/F 3 BHK 1800 Sft & ఫిల్మ్‌నగర్ 2400 Sft. 3BHK (New) 2 కార్స్ పార్కింగ్ N. రాఘవ రెడ్డి. ఫోన్ : 9848087754. [H-793301]

■ East Hyderabad Near Infosys, Premium 3BHK Flats, Gated Community, Club House, Modern Amenities. Just Rs. 4399 Per Sft. Call : 9502759933. [H-776650]

■ Premium Project Near Habsiguda Last 5 3BHK Flats for Sale, Gated Community, Club House, Swimming Pool, Fully Completed Must See. Call : 8897323735. [H-776649]

HOUSE FOR SALE

■ 2 BHK Flats & INDP Houses with Furniture HMDA, Near Hayathnagar, Gated Community, Loans, B. Bheem Reddy Ph: 8885060741, 9700974808 [HA-10026]

LAND FOR SALE

■ జనపహడ్ మెయిన్ రోడ్ ఫేసింగ్ 25 ఎకరాల అగ్రికల్చర్ భూమి. ఫుల్ నీటి సదుపాయంతో అమ్మకం. దామెరచర్ల దగ్గర, నల్గొండ జిల్లా. సంప్ర : 9115842234, 8499870866. [H-776444]

■ గజాల్లో కాదు ఎకరాల్లో భూమిలో పెట్టుబడి పెట్టండి. హైదరాబాద్ చేవెళ్ల దగ్గర, అర ఎకరం 70లక్షలు/1 ఎకరం 1.40 కోట్లు, క్లబ్ హౌస్ కూడకలదు. ఫోన్ : 9951297569. [HA-868]

PLOT FOR SALE

■ నారాయణఖేడ్ లో 369 ఎకరాల మెగా వెంచర్లో ఎర్ర చందనం మొక్కలతో & Free Resort తో కలిగిన 605 SQD కేవలం 5 లక్షలు, మార్కెటింగ్ టీం కావలెను. ఫోన్: 9000838648. [H-792718]

■ విశాఖ కొత్తవలస రైల్వేస్టేషన్‌కు అతి చేరువలో 100 గజాలు మామిడి, జామ, రోజ్‌వుడ్ మొక్కలతో 5 సంవత్సరాలు మెయింటెన్ చేసి ఇవ్వబడును. గజం రూ.3,900/- మాత్రమే. ఫోన్: 93473 75773 [V-1691]

■ రాజాపూర్ @NH-44 దగ్గర 0% ఇంట్రెస్ట్ తో 30 నెలల EMIతో అన్ని డెవలప్‌మెంట్‌తో 147 గజాల 'MUDA' లేఅవుట్ ఓపెన్ Plots కలవు. ఫ్రీ సైట్ విజిట్ కు సంప్ర.: 9949695027. [HA-876]

Services

■ బాలాజీ గోల్డ్ : మీ బంగారం బ్యాంకులో గాని ఏ ఇతర సంస్థలో ఉన్నా మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును (స్పాట్ క్యాష్), తాకట్టు షిఫ్టింగ్ చేయబడును. 90320 40019. [T-1740]

■ USA B1/B2, F1 Dates Available, Contact St. Anthony's Immigrations Call: 9290861309 [HA-786784]

ASTROLOGY

■ శ్రీ దుర్గాదేవి జ్యోతిష్యాలయం పండిట్ మార్తాండరావు శాస్త్రీ, జన్మపత్రిక మీ రెండు హస్తరేఖలు ఫోటో చూసి మీ జీవిత సంపూర్ణ భవిష్యత్తు శాస్త్రోముగా తెలుపగలరు. విద్య, ఉద్యోగం, వ్యాపారంలో లాభనష్టాలు, సంతానం, ప్రేమ వివాహం, కుటుంబ కలహాలు, వాస్తు/గ్రహదోషం, ఆరోగ్యం, విదేశీయానం, కోర్టు, మీకు ఎటువంటి సమస్యలకైనా 21 రోజుల్లో శ్రీ దుర్గాదేవి పూజ ద్వారా పరిష్కారం తెలుపగలరు. మలక్ పేట్, హైదరాబాద్. ఫోన్ : 8977279272. [HA-13157]

BUSINESS SERVICE

BUSINESS OFFER

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739 [H-776588]

■ అర్జెంటుగా మంచి 100% ప్రాఫిట్ గల బిజినెస్ కొసం Investment Partner కావలెను Food (ministores) Genuine Person Call me 7674990470 [H-792642]

■ ఇంటి నుండి 100 రకాల ఉత్పత్తులతో రోజు సంపాదన. LED's, TVs, AC's Mobiles కొత్తవి కొన/అమ్మబడును. Emi, Credit Cardలో బ్యాలెన్స్ ఉన్నవారికి Spot పర్సనల్/బిజినెస్ లోన్స్ ఫైనాన్స్ సౌకర్యం. ఫోన్ 9100729447 [HA-2902]

HEALTH CARE

■ మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరగడానికి, జాయింట్ పెయిన్స్, షుగర్‌కు. హైదరాబాద్ : హోటల్ శ్రీ కాస్టల్స్, కామత్ హోటల్ ఎదురుగా నాంపల్లి, స్టేషన్ రోడ్ ప్రతీ నెల 7, 14, 21 తేదీల్లో మందులు. [V-2515]

HOME NEEDS

PEST CONTROL

■ చెదలు, బొద్దింకలు, నల్లులు, బల్లులు, శానిటేషన్, వాసనలేని మరకలు పడని ISI కెమికల్స్‌తో నివారించే సంస్థ. హిందుస్థాన్ పెస్ట్ కంట్రోల్, సంప్ర: 7981533849, 9490179238. [HA-880]

PERSONAL CARE

CHANGE OF NAME

■ I, Deepa D/o. Praduman Singh, R/o. Flat No. 301, Beccun Shree Apartments, Camelot Layout Masjid Banda, Kondapur, K.V. Rangareddy, Telangana - 500084. have Changed my name and shall hereafter be Known as Deepa Singh. [UA-28052]

TOURS & TRAVELS

■ సాయి టూర్స్: రామేశ్వరం, కన్యాకుమారి Jan-21, గుజరాత్ సోమనాథ్, ఉజ్జయిని Feb-6, Mar-6, కర్ణాటక, ఉడిపి, గోకర్ణం, శృంగేరి Feb-19, మహారాష్ట్ర అష్టగణపతులు, శిరిడి Mar-16, ఫోన్ 9848864831. [H-793253]

Wanted

■ మంజు హోమ్ కేర్ సర్వీస్ నందు 24 గంటలు ఇక్కడనే ఉంటూ ఇంటిపని, వంటపని, వృద్ధులను, పేషెంట్స్‌ని పిల్లలను చూసుకోవడానికి వర్కర్స్ (స్త్రీలు) కావలెను. సంప్ర: 9493698334 [H-792696]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-776026]

■ ప్రముఖ ఆఫీస్ లో సెక్యూరిటీ గార్డ్స్, ASO, ఫీల్డ్ ఆఫీసర్స్, హౌ.కీ. బాయ్స్, (M/F) కావలెను, 8-12 గం.లు. Age:18-40y. Qly.0-డిగ్రీ, జీ.12-20 వేలు, జూబ్లీహిల్స్. ఫోన్ 9063239926, 9154219926. [H-779924]

■ Urgently Wanted Female Computer Operator with Full Communication Skills, Contact: 9347644456. [HA-786783]

■ Urgently Req. Accounts Manager, Qly. B.Com, Graduate Exp. 2-3 yrs. in Accounts, Salri As per Experience, Location Western Plaza Apartment, Ph: 9059602505. Email: westernplaza.mc@gmail.com [H-786782]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు

సాక్షి క్లాసిఫైడ్స్

3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

హైదరాబాద్ సిటీ ఎడిషన్‌లో 5 ప్రకటనలకు రూ. 2280/- (4 లైన్లు). ప్రతి అదనపు లైనుకు రూ. 540/-
గమనిక : జాబ్‌పై మీరు ఇచ్చే అన్ని ప్రకటనలపై 5% GST అదనం

జోన్ సెంటర్స్

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పల్లి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9010188892	మెహదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9010213322
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115

వివరాలకు : 6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34
Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453